


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జూలై 18 2025 | సంపుటి :0 | సంచిక :273 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

### ఆకట్టుకున్న ఊరేగింపు..డప్పు విన్యాసాలు





డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ– ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ– అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని అందులో పేర్కొన్నారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## బెట్టింగ్‌కు బానిసై సోదరుడి ఇంట్లో చోరీ.. నిందితురాలి అరెస్టు




హైదరాబాద్: బెట్టింగ్ మహమ్మారి బంధుత్వాల మధ్య చిచ్చు రేపుతోంది. బెట్టింగ్‌కు బానిసై ఓ సోదరి తన సోదరుడి ఇంట్లోనే చోరీ చేసింది.

2లో..

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం



హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లోని వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, కాప్రా, ఈసీఐఎల్, సైనిక్‌పురి, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బొల్లారం, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, చిలకలగూడ, బేగంపేట, అల్వాల్ ప్రాంతాల్లో వర్షం పడింది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల నుంచి వచ్చే ఉద్యోగులు అసౌకర్యానికి గురయ్యారు.

# కుటుంబం కడుపునిండా విషమే




- »ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- »కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- »పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- »తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- »కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- »అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- »సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- »తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు
- »విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- »ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు.

2లో..

## కార్యకర్తల అరెస్టులో పోలీసుల వైఖరిపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి కార్యకర్తల అరెస్టులో పోలీసుల వైఖరిపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా డీజీపీని ఉద్దేశిస్తూ పోస్టు పెట్టారు. రాజకీయ బాసుల ఆదేశాల మేరకు అమాయకులను అక్రమ కేసుల్లో ఇరికించి, అరెస్టులు చేసి, జైళ్లకు పంపుతున్నారని ఆరోపించారు. పాలనా అతిక్రమణలు, భయానక పరిణామాలు ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వంలో ఎవరూ శాశ్వతంగా ఉండబోరని గర్తుంచుకోవాలన్నారు. తమ రోజు వచ్చినప్పుడు ప్రతి చర్యను సమీక్షిస్తామని చెప్పారు. న్యాయ వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.



## హెచ్‌సీఏలో అక్రమాల వెనుక కేటీఆర్, కవిత హస్తం: టీసీఏ



2లో..

## కేసీఆర్ పాపాల వల్లే పోలీసుల నుంచి నాకు నోటీసులు: బండి సంజయ్



2లో..

## ఓఎంసీ కేసు..

### శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలన్న సీబీఐ



2లో..

## ఎస్పి డి ఎస్ పి సూచనలతో ట్రాఫిక్ నిబంధనలు జొన్నాడ







**ఆలమూరు (ఏపీ) కరపత్రం ప్రతినిధి ప్రతినిధి**
నేషనల్ హైవే జంక్షన్ లో ట్రాఫిక్ నిబంధనలను ఎస్పి.డిఎస్పి. సిఐ.చూచనలు మేరకు ట్రాఫిక్ పోలీస్ కటౌట్లను ఎస్సై నరేష్ ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలని హెల్మెట్ తప్పనిసరి అధ్యం తాగి వాహనాల నడప రాదని ప్రమాదాల నుండి వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలు పాటించి తమ కుటుంబాలు రోడ్డు పాలు అవకుండా కాపాడుకోవాలని ఎస్సై నరేష్ తెలియజేశారు.

## వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న బోడె రామచంద్ర యాదవ్

**కొత్తపేట (ఏపీ) కరపత్రం ప్రతినిధి ప్రతినిధి**



కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ దర్శించుకున్నారు. గురువారం వాడపల్లి వచ్చిన ఆయనకు దేవస్థానం సిబ్బంది స్వాగతం పలికారు. రామచంద్ర యాదవ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు.

## దశ దిన కర్మకు హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

**కరపత్రం ప్రతినిధి చింతకాని ప్రతినిధి:**
మండల పరిధిలోని రామకృష్ణపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు శెట్టి మోహన్ రావు గారి సతీమణి అన్నపూర్ణ గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ సీడ్స్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు.అదే గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యం కారణం గా మృతి చెందిన చెరుకూరి మాధవరావు కుటుంబాని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాలా పుల్లయ్య, కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంత రావు, జిల్లా నాయకులు మంకెన రమేష్, కురుగుంట్ల రవీందర్ రెడ్డ్ మాజీ సర్పంచ్ కన్నీబోయిన కుటుంబ రావు వాకా సీతారామి రెడ్డి, వాకా సైదా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్, శెట్టి సతీష్, సకినాల అంజయ్య శెట్టి సురేష్, పోతురాజు ఉపేందర్ వేల్పుల రాంబాబు,దేవరపల్లి మోహన్ రెడ్డి, గుండ్లపల్లి శేషు మంచాల నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచారం చేయమని ఒత్తిడి.. నిరాకరించిందని ప్రియుడు చాకుతో పొడిచి హత్య

**అంబేద్కర్ కోనసీమ జిల్లా - రాజోలు(ఏపీ) కరపత్రం ప్రతినిధి ప్రతినిధి**
రాజోలు మండలం బి.సావరం గ్రామం సిద్దార్థనగర్ లో ఓ వివాహిత యువతిని ఆమె ప్రియుడు దారుణంగా హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది.స్థానికంగా నివాసముంటున్న ఓలేటి పుష్ప (22) గతంలో వివాహం చేసుకుని విడాకులు తీసుకుంది. అనంతరం షేక్ షమ్మ (22) అనే యువకుడితో కలిసి గత ఆరు మాసాలుగా బి.సావరం గ్రామంలో అద్దె ఇంట్లో సహజీవనం చేస్తోంది.షమ్మ గత కొన్ని రోజులుగా మద్యంతాగి పుష్పను వ్యభిచారం చేయాలని గొడవపడుతూ ఒత్తిడి చేయడం ప్రారంభించాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో “నా వెంట రావాలి” అంటూ మరోసారి అదే విషయంపై వాదన చోటుచేసుకుంది. పుష్ప నిరాకరించడంతో కోపంతో షేక్ షమ్మ ఆమెను చాకుతో ఎడమ రొమ్ము మీద, కాలిపై పొడిచి హత్య చేశాడు.దీనితో పాటు పుష్పను అడ్డుకునే ప్రయత్నం చేసిన ఆమె తల్లి గంగ, సోదరుడిని కూడా గాయపరిచి పరారయ్యాడు. తీవ్రంగా రక్తస్రావం అయిన పుష్ప ఘటనాస్థలంలోనే మృతి చెందింది.సమాచారం అందుకున్న రాజోలు సీఐ నరేష్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. నిందితుడు షేక్ షమ్మ కోసం 2 టీమ్ లతో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు....

## అయ్యప్ప ఆలయంలో విశేష పూజలు

**గాజెంగి మహేశ్వర్,కరపత్రం మెటుపల్లి**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ కార్యవర్గం గురువారం స్వామి వారి పూజ కార్యక్రమాల అనంతరం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఉత్సవాలపై సమీక్షలో భాగంగా ఆగష్టు 12 మంగళవారం జరిగే సంకటహర చతుర్థి సందర్భంగా మహాలక్ష్మీ గణపతి స్వామి వారికి రాత్రి పంచామృత అభిషేకం, చక్కరాభిషేకం చంద్రోదయం అనంతరం అన్నప్రసాద వితరణగావిస్తారు.

# కుటుంబం కడుపునిండా విషమే

మొదటిపేజీ తరువాయి
ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి ?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్
అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్‌ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు
34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

### బెట్టింగ్‌కు బానిసై సోదరుడి ఇంట్లో చోరీ..

## నిందితురాలి అరెస్టు

మొదటిపేజీ తరువాయి
ఈ ఘటన హైదరాబాద్‌లోని గాజుల రామారం పరిధి షిర్డీహిల్స్‌లో చోటుచేసుకుంది. ఈ నెల 5న చోరీ జరగ్గా.. తాజాగా నిందితురాలని పోలీసులు అరెస్టు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తులో కీలక వివరాలు రాబట్టారు.బెట్టింగ్‌కు బానిసైన సోదరే చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసైన ఆమె.. దాదాపు రూ.5లక్షలు అప్పు చేసింది. ఆ మొత్తాన్ని తీర్చేందుకు.. తన స్నేహితులు కార్తిక్, అఖిల్‌తో కలిసి చోరీకి పథకం వేసింది. కారుకు పూజ చేసేందుకు సోదరుడు కర్మాన్‌ఘాట్ వెళ్లిన సమయంలో తన పథకాన్ని అమలు చేసి.. 12 తులాల బంగారం, వెండి ఆభరణాలు చోరీ చేసింది. అనంతరం వాటిని తనఖా పెట్టి డబ్బులు తీసుకుంది. నిందితులు ముగ్గర్నీ అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## క్రెడిట్ తీసుకోవాలని చూసి.. ఇప్పుడు కోహ్లీపై నిందలా?: భాజపా విమర్శలు

ఐపీఎల్ విజయోత్సవాల వేళ బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక కీలక విషయాలను వెల్లడించింది. దానిలో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ పేరును ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వంపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆర్సీబీ విజయానికి ప్రభుత్వం క్రెడిట్ తీసుకోవాలని చూసిందని, ఇప్పుడు ఫ్రాంచైజీని, కోహ్లీని నిందిస్తోందని దుయ్యబట్టింది
హైకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ నివేదికను బయటపెట్టింది. పోలీసుల నుంచి అనుమతులు తీసుకోకుండానే విధాన సౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు జరిగే విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాల్సిందిగా ప్రజలను ఆహ్వానిస్తూ ఆర్సీబీ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టింది. అభిమానులతో కలిసి ఈ విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవాలనుకుంటున్నట్లు విరాట్ మాట్లాడిన వీడియో క్లిప్‌ను షేర్ చేసిందని ఆ రిపోర్ట్ పేర్కొంది. ఇవన్నీ చిన్నస్వామి స్టేడియానికి భారీగా ప్రజలు తరలి రావడానికి దోహదం చేశాయని వెల్లడించింది. ఎంట్రీపాస్‌లపై నెలకొన్న గందరగోళం.. చివరకు తొక్కిసలాటకు దారితీసిందని తెలిపింది.
రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుందని ఈ నివేదికపై భాజపా ఆగ్రహం వ్యక్తంచేసింది. “ఆర్సీబీ ఒక్కటే ప్రజలను ఆహ్వానించలేదు. కాంగ్రెస్ కూడా వారిని ఆహ్వానించింది. నివేదిక ప్రకారం ఆర్సీబీది మాత్రమే తప్పు అయితే.. ప్రభుత్వం పోలీసు అధికారులను ఎందుకు సస్పెండ్ చేసినట్టు..? ఈవెంట్ నిర్వహిస్తామని ఆర్సీబీ నుంచి సమాచారం ఉంటే.. ప్రభుత్వం అనుమతి నిరాకరించిఉండాలి. ఆ విజయానికి క్రెడిట్ తీసుకోవడం కోసమే.. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రజలను ఆహ్వానించారు. ఇప్పుడు గొప్ప ఆటగాడు కోహ్లీ, ఆర్సీబీ మీద నిందలు వేయడం తప్పు” అని భాజపా నేత అరవింద్ బెల్లాడ్ విమర్శలు చేశారు.జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందగా 53 మంది గాయపడ్డారు. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చిన నేపథ్యంలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైఖెల్ డి.కున్హా నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్ వేసింది. అది ఇటీవల నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. దానిని రహస్యంగా ఉంచాలని ప్రభుత్వం అభ్యర్థన చేయగా.. అందుకు కోర్టు తిరస్కరించడంతో ఈ రోజు బహిర్గతమైంది. అలాగే తొక్కిసలాట ఘటన తర్వాత విజయోత్సవాలను ఎందుకు నిలిపివేయలేదో ఆ నివేదికలో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. అప్పటికే అక్కడ అభిమానులు గుమిగూడి ఉన్నారని, అకస్మాత్తుగా వాటిని నిలిపివేయడం వల్ల అభిమానుల్లో ఆగ్రహం వ్యక్తమై, హింసాత్మక పరిస్థితులకు దారితీయొచ్చని భావించామని తెలిపింది. ఈ ఘటనను దృష్టిపెట్టుకొని వేడుక సమయాన్ని తగ్గించామని వివరణ ఇచ్చింది.

## హెచ్‌సీఏలో అక్రమాల వెనుక కేటీఆర్, కవిత హస్తం: టీసీఏ

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేసీఆర్ పాపాల వల్లే పోలీసుల నుంచి నాకు నోటీసులు: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాల వల్లే పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన స్పందించారు.
“ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి నోటీసులు వచ్చాయి. నాతో పాటు నా కుటుంబం, సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. పడకగదిలో దంపతుల మాటలూ ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారు. నాకు తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేస్తాను” అని బండి సంజయ్ అన్నారు.

# ఓఎంసీ కేసు..

### శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలన్న సీబీఐ



మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. ఓంఎసీకి అక్రమంగా మైనింగ్ లీజు అప్పగించారని అన్నారు. ఓఎంసీకి లీజు కేటాయించేలా శ్రీలక్ష్మి చొరవతీసుకున్నారని కోర్టుకు వివరించారు. పలు దరఖాస్తులు వచ్చినా ఓఎంసీకి లీజు వచ్చేలా చూశారని తెలిపారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారనడానికి ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాతే సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. సబిత, కృపానందం కేసును తనకు అన్వయించుకోవడం సరికాదని.. శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

# ఇద్దరు ఆదివాసీ టీచర్లను హత్య చేసిన మావోయిస్టులు

**– ఈ టీచర్లు కూడా ఖనిజ సంపద దోచుకోవడానికి వచ్చారా?**

**– స్థానికులైన ఆదివాసీలను చంపే కిరాతక చర్యలు ఎవరికోసం?**

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

మావోయిస్టుల క్రూరత్వానికి ఇద్దరు ఉపాధ్యాయులు బలయ్యారు.

"రాష్ట్ర శిక్షాదూత్" పథకం కింద నియమించిన ఇద్దరు ఉపాధ్యాయులను ఈ నెల 15 న ఛత్తీస్ గఢ్ లోని ఇంద్రావతి జాతీయ ఉద్యానవనం ప్రాంతంలో నక్సల్స్ హత్య చేశారు.పిల్లూర్ అనే గ్రామానికి చెందిన వినోద్ మాడే (28), టెకమెట గ్రామానికి చెందిన సురేష్ మెటా (29) ని ఇన్ఫార్మర్లుగా పేర్కొంటూ... ఇళ్ల నుంచి బయటికి లాగి మరీ దారుణంగా చంపారు.ఈ ప్రాంతంలో ప్రాథమిక విద్య కూడా సరిగ్గా అందలేని పరిస్థితులు. అక్కడ నివసించే వారంతా స్వచ్ఛమైన అడవి బిడ్డలు ఆదివాసీలు. నాగరికత తెలియని అమాయక జీవులు. ఆ ప్రాంతంలో చదువు ఉండదు. ఆ కీకారణ్యంలో పనిచేయడానికి ఎవరూ ముందుకు రారు. బయట ప్రాంతాల నుంచి ఉద్యోగాలు చేయడానికి ఎవ్వరూ ఆసక్తి చూపరు.

ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన అమలు చేసేవారు ఉండరు. ప్రభుత్వం రకరకాల ప్రోత్సాహకాలు అందిస్తూ పని చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి అక్కడ నెలకొని ఉంది.

**– బ్రిటిష్ వారి కాలం నుండి దండకారణ్యాన్ని, అటవీ సంపదలను దోచుకోవడం మాత్రమే జరిగింది. దానికి కొనసాగింపుగా అక్కడ మావోయిజం వచ్చి చేరింది**

భౌగోళిక సౌలభ్యం ఉందని చైనా, పాకిస్తాన్ మరియు అమెరికా లాంటి సామ్రాజ్యవాద శక్తులు అక్కడ దేశ వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తూ వచ్చాయి. పోలీసులు గాని, రక్షణ బలగాలు గాని సులభంగా తిరగలేని నేల అది.ఈ సౌలభ్యాన్ని ఆసరాగా చేసుకుని నక్సలిజం మావోయిజం అక్కడ ఒక సామ్రాజ్యాన్ని నిర్మించింది. నేపాల్ టు కేరళ అనే రెడ్ కారిడార్ ను సృష్టించి



ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా కేంద్రానికి 57 కి.మీ ల దూరంలోని పిల్లూర్ అనే కీకారణ్య గ్రామంలో పని చేస్తున్న ఇద్దరు ఆదివాసీ బిడ్డల్ని మావోయిస్టులు నరికి చంపింది ఇక్కడే. " విప్లవం విజయం సాధినట్టేనా? "

దేశాన్ని అల్లకల్లోలం చేయడానికి అందమైన సామ్యవాద భావాలను ప్రచారం చేస్తూ ప్రజలకు పిచ్చి ఎక్కించే ప్రయత్నం జరిగింది. స్థానిక పోలీసులకు ఈ ఉపద్రవాన్ని తట్టుకోవడం సాధ్యం కాలేదు. కాబట్టే కేంద్ర రక్షణ దళాలు రంగంలోకి దిగాల్సిన దౌర్భాగ్యం దాపురించింది.ఆపరేషన్ కగార్ చేపట్టి ఈ రాజ్యాంగ వ్యతిరేక శక్తుల ఆట కట్టించడానికి కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు సన్నద్ధమై పనిచేస్తున్నాయి.ఇది తట్టుకోలేని చైనా తొత్తులుగా ముద్రపడ్డ మావోయిస్టులు ఈ ఆపరేషన్ కగార్ ఆపించడం కొరకు చేయని ప్రయత్నం లేదు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ సంపద దోచుకోవడానికి, ఖనిజ సంపద కొల్లగొట్టడానికి, కార్పొరేట్ శక్తులకు దండకారణ్యాన్ని అప్పగించడానికి ఈ ఆపరేషన్ కగార్ చేపట్టిందని మావోయిస్టుల ఫ్రంటల్ ఆర్గనైజేషన్ శాంతి చర్చల పేరుతో ఒక నాటకాన్ని ఆడాయి. ఇంకా ముందుకెళ్లి ఆదివాసీలను చంపడానికే ఈ కగార్ ను ప్రభుత్వాలు మొండిగా అమలు చేస్తున్నదని ప్రచారం జరిగింది.

**– ఆదివాసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తూ నాటకాలాడుతున్న మావోయిస్టులే లెక్కలేనంతమంది ఆదివాసీలను చంపుతున్నారు**

పోలీస్ ఇన్ ఫార్మర్ ల పేరుతో, గత రెండు నెలల్లో మావోయిస్టులు పదుల సంఖ్యలో ఆదివాసీలను చంపేశారు.

నిన్నగాక మొన్న ఇద్దరు ఆదివాసి బిడ్డలను మావోయిస్టులు గొడ్డళ్లతో నరికి చంపారు.

చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కేంద్రానికి 57 కిలోమీటర్ల దూరంలో ఉన్న పిల్లూర్ అనే గ్రామంలో స్థానికులైన ఇద్దరు ఆదివాసి యువకులను మావోయిస్టులు చంపిన తీరును లోకం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

హెచ్ ఎస్ సి చదివి కూడా ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేని ఈ ఇద్దరు యువకులు ప్రభుత్వ పథకం ద్వారా తమ సొంత నేలలో పనిచేయడానికి ముందుకు వస్తే వాళ్లు పోలీస్ ఇన్ ఫార్మర్లు ఎలా అవుతారు?

**– ఇన్నాళ్లు అడవి బిడ్డలుగా నేల తల్లి ఒడిలో జీవించిన ఆ ఇద్దరు అకస్మాత్తుగా ఇన్ ఫార్మర్లు అయ్యారా?**

వీరిద్దరు ప్రభుత్వ పథకం కింద ఎంపికయ్యారు.ఆ ప్రాంతంలో చదువులు బోధించి, పరిస్థితుల్ని మెరుగు పరచడానికి ముందుకు వచ్చారు. అలాంటి వ్యక్తుల్ని ఇన్ఫార్మర్లు అంటూ మావోయిస్టు నక్సల్స్ కాల్చేశారు. వీరికి నెలకు 12,000 రూపాయల చొప్పున జీతాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది.చాలా చాలా రిమోట్ ప్రాంతాలు, అడవుల్లో వున్న గ్రామాలకు వెళ్లి, ప్రాథమిక పాఠశాలల్లో ఈ పథకం కింద ఎన్నికైన వారు పాఠాలు బోధించాలి.దశాబ్దాలుగా మావోయిస్టులు అటవీ, గిరిజన ప్రాంతాలను తమ అదుపులో వుంచుకోడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నారు.భయం, హింస అనే మార్గాల ద్వారా అనేక మంది గిరిజనుల్ని హత్య చేస్తున్నారు. ప్రభుత్వాలకు గానీ, భద్రతా బలగాలకు గానీ సహకరిస్తున్నారన్న అనుమానంతో అమాయక ఆదివాసీలను చంపేస్తున్నారు. నెల క్రితమే ముగ్గుర్ని హత్య చేసిన మావోలు ఇప్పుడు మరో ఇద్దరు ఆదివాసి బిడ్డల్ని చంపేశారు.బీజాపూర్ జిల్లా పెద్దకోర్మ గ్రామంలో

**– జూన్ 17 న ముగ్గురు గ్రామస్థులను నక్సల్స్ దారుణంగా హత్య చేశారు**

ప్రభుత్వానికి సహకరిస్తున్నారన్న ఆరోపణలతో ముగ్గుర్ని గొంతుకోసి చంపేశారు. ప్రభుత్వానికి సహకరించకూడదని ప్రజల్లో భయోత్పాతం రగిలించడానికి మావోయిస్టు నక్సల్స్ ఈ పని చేశారు.

**– మే 12 వ తేదీన కూడా**

మే 12 న కూడా సాయంత్రం నలుగురు గ్రామస్థులను నక్సల్స్ దారుణంగా హత్య చేశారు. బాధితుల్లో కాంగ్రెస్ నేతలు కూడా వున్నారు.రాత్రి 11:30 ప్రాంతంలో గ్రామంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన సమయంలో కాంగ్రెస్ నేత, మరుద్బాక సొసైటీ అధ్యక్షుడు నాగ భండారిని నక్సల్స్ గొడ్డలితో నరికి చంపారు.

2024 లో ఆయన అన్నయ్య తిరుపతి భండారిని కూడా ఇలాగే హత్య చేశారు.

**– మావోయిస్టులు ఎవరికి మిత్రులు?**

**– మావోయిస్టులు ఎవరి శ్రేయోభిలాషులు?**

అసలు ఈ మావో ఎవరు?

చైనా చైర్మన్ గా పిలువబడ్డ చైనా దేశానికి చెందిన మావో జేడుంగ్ పేరు పెట్టుకొని భారత దేశంలో హింస రచన చేస్తున్న ఈ మావోయిస్టులు దేశానికి ఏ మాత్రం ఉపయోగపడని హింసవాదులు.

మావోయిస్టులకు నిజంగా దేశం పైన ప్రేమ ఉంటే, ఆదివాసీలపై ప్రేమ ఉంటే అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే, ఆ రాజ్యాంగం ద్వారా రూపొందిన భారత చట్టాలపై గౌరవం ఉంటే తమ ఈ అరాచక హింస ఆచరణను పక్కనపెట్టి ఆయుధాలు త్యాగం చేసి ప్రజాస్వామ్య బాటలో ప్రజల కొరకు పని చేయవలసిందిగా ప్రజలందరూ ఇప్పుడు మావోయిస్టులను ఆదేశిస్తున్నారు.

ఈ దేశం కంటే ఏ సిద్ధాంతం కూడా గొప్పది కాదు.

దేశమే ముందు తరువాత మిగతావి.

ఏ పార్టీ అయినా ఏ మతమైనా చివరికి ఏ సిద్ధాంతమైనా ఈ నేలకు వ్యతిరేకంగా పనిచేస్తే వారు కచ్చితంగా దేశద్రోహుల కిందే పరిగణించబడతారు.

## మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో గురువారం మట్టి చక్రపాణి తండ్రి గంగారాం రూ 1, 00, 116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో మహారాజ పోషకులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది. మెట్ పల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ వీరికి, వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ స్వామిశ్రీ లక్ష్మీ గణపతి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాం అని అన్నారు.

## PRTU సభ్యత్వ నమోదు

**– గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి**



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఆర్టీయూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు అన్నారు. గురువారం పీఆర్టీయూ టిఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా మెట్ పల్లి మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ గవర్నమెంట్ హై స్కూల్, బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హైస్కూల్ వేంపేట్ ఆరపేట్ పాఠశాలలో సభ్యత నమోదు చేశారు.

## మేడ్చల్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**– లారీ బీభత్సంలో కార్మికుడు మృతి**

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని వ్యక్తి మృతి చెందాడు.మెదక్ జిల్లా చేగుంటకు చెందిన మేకల రాములు(55) కరెంటు పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. గురువారం నాచారంలో విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా చెక్‌పోస్ట్ వద్ద లారీ ఢీకొట్టింది. రాములు కిందపడిపోతే మరో ట్యాంకర్ లారీ తలపై నుంచి వెళ్లింది. అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

## న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలి




**కొండబత్తిని అమర్ నాథ్,కోరుట్ల టౌన్**

న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే లక్ష్యం అని జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ నారం అరుణ్ కుమార్ గారు అన్నారు.గురువారం అంతర్జాతీయ న్యాయవాద దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల కోర్ట్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. న్యాయ రంగంలోని వారి సేవలను గుర్తిస్తూ గౌరవ న్యాయమూర్తిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీపీ ప్రణయ్‌ను ఘనంగా సన్మానించారు.ప్రస్తుతం బొంబాయి లో ఉన్న కోరుట్ల న్యాయవాది శ్రీ బోయిని సత్యనారాయణ,కరపత్రం ప్రతినిధితో ఫోన్ లో మాట్లాడి, అంతర్జాతీయ న్యాయవాద దినోత్సవం సందర్భంగా న్యాయవాదులకు,న్యాయమూర్తులకు,న్యాయ శాఖలో సేవలందిస్తున్న సిబ్బందికి శుభాకాంక్షలు అందించారు.

## యువ న్యాయవాదులకు సన్మానం



**గాజెంగి మహేశ్వర్,కరపత్రం మెటుపల్లి**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మండల యువ న్యాయవాదులు అలాల శంకర్, సంఘం సాగర్ లను ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేందర్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ సౌడల కమలాకర్, కాశిరెడ్డి బస్కార్ రెడ్డి, అరె రమేష్, రాదరపు దేవదాస్, గన్నరపు ప్రసాద్, తలరి అనంద్, అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా ఫూలే కళాశాల ప్రిన్సిపాల్ షీలా సస్పెండ్

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట్ మండలం తుర్కపల్లి లోని మహాత్మ జ్యోతిబా పూలే కళాశాల ప్రిన్సిపాల్ షీలా ను కలెక్టర్ సస్పెండ్ చేశారు.తమకు సరైన వసతులు లేవని విద్యార్థులు ధర్నాకు దిగిన విషయం విదితమే. మొన్న క్షేత్రస్థాయి పరిశీలన చేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి గారు విద్యార్థులకు కనీస వసతులు లేవని గుర్తించారు.సౌకర్యాలు కల్పించడంలో అలసత్వం వహించినందుకు బుధవారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# Yoga is a mind-body practice

## with roots in ancient India that combines physical postures, breathing exercises, and meditation to promote overall well-being •




**Karunakar Malligari, Karapatram Correspondent**

Sadhguru Gurukulam, Isha Foundation delivers classical Hatha Yoga in its full depth and dimension.
It is Sadhguru's vision to offer this ancient science in all its purity and make it available to every individual.

This Hatha Yoga stems from a deep understanding of the mechanics of the body, and uses yogic postures, or yogasanas, to enable the system to sustain higher levels of energy.

By practicing this profound science, one can change and enhance the way one thinks, feels, and experiences life.

These Hatha Yoga programs offer a comprehensive set of asanas which require no special physical agility or previous experience of yoga.

It is a very subtle process of changing the energy in the system, which in turn straightens out physical and mental imbalances.

Regular practice of Hatha Yoga not only improves health and wellbeing, but also significantly enhances the experience of kriyas and meditation.

Hatha Yoga is imparted not as a physical exercise, but in its full depth and dimension, enabling a person in the most fundamental way, to flower into his ultimate potential.

* Asanas are not about fitness, flexibility, or building muscle. If you know how to hold your body, you can experience the whole cosmos within yourself. This is yoga • - Sadhguru

We offer yoga in its traditional form, from ages, without any distortion. All these practices are structured by sadhguru giving participants immense benefits like..

* Learn once. Practice for life. Get lifetime guidance •

Practices and benefits of workshops offered.

### * Bhutha Shuddi Decription •

Benefits
Keeps the system in harmony and balance
Prepares the system to handle powerful states of energy
Enhances the capabilities of the physical body, mind and energy system
Creates the basis to gain complete mastery over the human system

### Upa-Yoga Description •

Benefits
Relieves physical stress and tiredness
Strengthens the joints and muscles
Rejuvenates the body after periods of inactivity
Negates the effects of jetlag and long travel

### Angamardana Description •

Benefits of angamardana
Aids to weight-loss
Strengthens the spine, skeletal and muscular systems
Builds physical strength, fitness and tenacity
Invigorates the body, bringing a sense of lightness and freedom in the body
Revitalizes the body including the muscles, blood circulation, skeletal and nervous systems

### Surya Kriya And Surya Shakti •

Benefits
Develops mental clarity and focus
Remedies weak constitutions
Boosts vigor and vitality
Balances the body, mind and energies
Rejuvenates all the major organ systems including balancing hormonal levels
Supports one to become meditative and experience peacefulness and joy.

### Yogasanas Description

Benefits
Relief of chronic health conditions
Evolution of body and mind towards a higher possibility
Stabilization of the body, mind and energy system
Deceleration of the aging process

### EYE-Care practices description •

Eye care practices we offer are a natural way to improve vision related issues which many a times stem from routine patterns of sitting in front of computers, televisions, phones etc.
Benefits
Strengthens the eye muscles
Improves eyesight
Helps relieve eye strain from prolonged exposure to computers, bringing relaxation to eyes
Recommended for those with Myopia and Hypermetropia

### Jala neti description •



It's a process of cleansing the nasal passages
Benefits
Helps with the diseases of eyes, nose, throat
Removes excess mucus and pollutants from nasal passages and sinuses
Helps relieve insomnia, tiredness, improves quality of sleep
Prevents and helps with respiratory tract diseases like asthma, pneumonia, bronchitis
Relieves cold, allergies, sinusitis
Helps with tonsillitis, allergic rhinitis, hay fever
Relieve migraine and headaches, anxiety, stress release and brings tranquility
Helps with epilepsy

### * Thoppukaranam •

A yogic practice involving specific hand and body movements to stimulate brain activity and enhance cognitive functions
Benefits
Exercises the body
Activates the brain
Brings balance between right and left brain
Leads to neurological alertness
Enhances thinking capacity, concentration and memory
Releases tension and brings ease
Helps with mild depression and anxiety
Beneficial for those with diabetes
Beneficial for children especially those with disabilities like autism, dyslexia, ADD, adults with alzhiemers etc

### Bhastrika Kriya •

Bhastrika Kriya is a powerful kriya, which purifies the blood and increases lung capacity. It can be of assistance to people with asthma, allergy, sinusitis, hormonal imbalance and skin disease.
benefits

It purifies the blood and makes breathing better
Improves lung capacity and relaxes the system
Benefits those with the following conditions: asthma, allergy, Sinusitis, Diabetes, Hormonal Imbalance, Skin diseases

### And many more practices are offered •

The Programs can be customized for individuals of all ages from children to seniors and address a wide spectrum of people.

### Solutions are offered for

Chronic conditions like diabetes, hormonal imbalance, obesity
Mental health support for insomnia, anxiety, PTSD
Cognitive development for children: memory, attention, focus
Physical ailments like back pain, migraine, sinus etc etc •
We also offer Personalized one-on-one sessions at home across Hyderabad
Corporate yoga for stress and productivity.

Therapeutic practices tailored to specific health goals
Workshops for strength, weight loss & vitality

Each session is precise, meditative, and aligned with the classical methods designed by Sadhguru.

We don't want you to come every month and pay us •

We want you to come once and take yoga with you for life, and if you ever need support, we%µ%ll be here. This reduces the money spent on monthly yoga studios, and thereby increases your savings.

### What Makes Us Unique? •

* One-time learning model with lifetime access
* Rooted in Classical Hatha Yoga—not modified modern versions
* Focus on therapeutic outcomes beyond fitness
* Certified instruction under Isha Foundation%µ%s rigorous training
* Custom programs for working professionals, homemakers, children, and elders

Whether you%µ%re seeking relief from ailments, wanting to deepen your spiritual path, or looking to support your child%µ%s growth, we are here to offer a safe, sacred, and powerful space to begin.

**- Free consultation available. Private sessions & workshop bookings now open •**

## బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి




**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని పిఆర్టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ళ అమరనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వం నమోదు చేశారు. సభ్యత్వ నమోదులో రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బాధ్యులు ఈగ శ్రీధర్ కుమార్, రాజేష్ మండల అధ్యక్షులు జి అశోక్ పాల్గొన్నారు.

## మెటుపల్లి లో నమస్తే డే కార్యక్రమం




**– నిర్వహించిన మున్సిపల్ కమిషనర్**

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్‌పల్లి పట్టణంలో గురువారం "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" మున్సిపల్ కమిషనర్ మోహన్ గురువారం మెట్‌పల్లి లో కార్యక్రమం నిర్వహించారు. మెటుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "నమస్తే ప్రోగ్రాం"లో భాగంగా నమస్తే డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ వ్యక్తిగత రక్షణ పరికరాలు పర్సనల్ ప్రొటెక్టివ్ ఏరిక్రూట్మెంట్ మెంట్ గురించి అవగాహన కల్పించడంతో పాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ గురించి అవగాహన కల్పించారు.

## పోచమ్మ అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించిన గంగపుత్రులు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మెట్ పల్లి పట్టణ గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహిస్తారు. సంఘ భవనంలో ప్రారంభమైన ఊరేగింపు, పట్టణంలోని పలు వీధులు దాటి పోచమ్మ ఆలయం చేరింది. అక్కడ అమ్మవారికి బోనంతో బెల్లం అన్నం నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమయానికి పడుతూ, పంటలు పండాలనే అభీష్టంతో పూజలు చేశారు. తోటి గంగపుత్ర బంధువులకు,సమస్త ప్రజలకు శుభాలు కలగాలని పారిపల్లి అంజయ్య శుభాకాంక్షలు అందించారు.